ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
5★★★
జిల్లా వార్తలు
శనివారం 29 నవంబరు 2025



రెండో రోజు నామినేషన్ల జోరు..

- 151 సర్పంచ్.. 321వార్డు స్థానాలకు..

సిరిసిల్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో పోటీకి సిద్ధపడ్డ అభ్యర్థులు మొదటి విడతలో రెండో రోజు నామినేషన్ల జోరును కొనసాగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో ఐదు మండలాల్లో 85సర్పంచులు 748 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ శనివారంతో ముగుస్తుంది. శుక్రవారం రెండోరోజు 31 కేంద్రాల ద్వారా 151 సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు, 321 వార్డు స్థానాలకు నామినేషన్లు వచ్చాయి. ఇప్పటివరకు మొదటివిడతలో సర్పంచ్ స్థానాలకు 193 నామినేషన్లు, 353 వార్డు స్థానాలకు నామినేషన్లు వచ్చాయి.

రెండోరోజు నామినేషన్ల వివరాలు

మండలం	సర్పంచ్	వార్డులు
రుద్రంగి	07	50
వేములవాడ	35	75
వేములవాడరూరల్	33	59
కోనరావుపేట	59	78
చందుర్తి	17	59
మొత్తం	**151**	**321**

‘దీక్షా దివస్’ను విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డిపేట, నవంబరు28(ఆంధ్రజ్యోతి): ఈ నెల 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన ‘దీక్షా దివస్’ను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై కేసీఆర్ ఉద్యమాన్ని చేపట్టారని అన్నారు. నవంబరు 29న కేసీఆర్ చేపట్టిన దీక్ష దేశాన్ని కదిలించిందని అన్నారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల మనోభావాల ఆకాంక్ష దీక్ష ద్వారా సాకారమైందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చిందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు పర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో చేపట్టే దీక్షా దివాస్‌కు నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ప్యాక్స్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు సుభాష్, నర్సింహారెడ్డి, రమేశ్, సందీప్, శ్రీనివాస్, దేవరెడ్డి, నర్సింలు, సుధాకర్‌రావు, అజిమొద్దిన్, రాజం, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి పదవీ స్వీకరణ

సిరిసిల్ల టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్ ఆదివారం పదవీ స్వీకరణ మహోత్సవం ఉంటుందని శుక్రవారం జిల్లా గ్రంథాలయం ఛైర్మన్ నాగుల సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు జిల్లా కేంద్రం నేతన్న చౌకి నుంచి పద్మనాయక కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మత్ హుల్లా హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం పాల్గొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లాలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

సతీమణులకే జై..



- రిజర్వేషన్ల మార్పుతో మహిళలకు ఛాన్స్
- జిల్లాలో 260 సర్పంచ్ స్థానాల్లో 119 మహిళలకే..
- 2268 వార్డు స్థానాల్లో 916..
- జనరల్ స్థానాల్లోనూ పోటీకి ఆసక్తి..
- రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ పోరు

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

రాజకీయాల్లో వచ్చే మార్పులు ఎప్పటికప్పుడు కార్యకర్తల్లో ఆశ్చర్యానికి గురిచేస్తుంటాయి. రాజకీయాల్లో ఏర్పడే స్నేహాలు అవసరార్థం కుదిరేవిగా నిరూపిస్తాయి. తమ అవసరాలకు అడ్డుపడనంత వరకు మాత్రమే తమ స్నేహితులు, శిష్యులకు అవకాశం కలిపించడానికి గురువులు సహకరిస్తారు. అలా కాకపోతే శిష్యులు కూడా రాజకీయ వ్యవహారాలు చూడడం, జెండాలు మోసే కార్యకర్తగానే మారిపోతారు. గురువులు కూడా వారి కింది స్థాయిల్లోనే ఉంచడానికి కృషి చేస్తారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు కావడంతోపాటు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ శనివారం ముగుస్తుంది.

జిల్లాలోని 260 సర్పంచ్‌లు, 2268 వార్డు సభ్యులకు సంబంధించిన వాటి రిజర్వేషన్ల ఖరారు కొందరి స్థానాలు మారిపోయాయి. జనరల్‌గా అవుతాయి అనుకున్న మహిళలకు రిజర్వ్ అయ్యాయి. ఎన్నో యేళ్లుగా రాజకీయాల్లో, పదవుల్లో ఉన్న వారు రిజర్వేషన్లు మారడంతో తమ శిష్యులకు, ఇతరులకు అవకాశం కల్పించడానికి ఇష్టపడడం లేదు. గతంలో పలుమార్లు సర్పంచ్‌లుగా పనిచేసిన వారు, వారి భార్యలను రంగంలోకి నిలపడానికి సిద్ధమయ్యారు. మరోవైపు వృద్ధాప్యంతో పదవుల్లో కొనసాగలేకపోయిన వాళ్లు కూడా తమ వారసత్వంగా కొడుకులను రంగంలోకి తీసుకురావడంతో ఎన్నో యేళ్లుగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న ఆశావహులకు నిరాశే ఏర్పడింది. కేవలం అధికార పార్టీలే కాకుండా విపక్ష పార్టీల్లో ఇదే పరిస్థితి ఉండడంతో రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఆశా వహుల్లో ఆవేదన వ్యక్తమవుతోంది.

మహిళలకు 1035 సర్పంచ్, వార్డు స్థానాలు..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాలు ఉండగా, 260 సర్పంచ్, 2268 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. సర్పంచ్ స్థానాల్లో 119 స్థానాలు, 916 వార్డు స్థానాలు మహిళలకు కేటాయించారు. సర్పంచ్ స్థానాల్లో 56 బీసీలకు రిజర్వ్ చేశారు. ఇందులో మహిళకు 24 స్థానాలు, జనరల్‌గా 32 స్థానాలు ఉన్నాయి. వంద శాతం ఎస్టీ పంచాయతీలు 26 ఉండగా 11 మహిళలకు, 15 జనరల్‌కు కేటాయించారు. మిగతా నాలుగు ఎస్టీ స్థానాల్లో రెండు మహిళలు, రెండు జనరల్‌గా ఉన్నాయి.

ఎస్సీలకు 53 స్థానాలు కేటాయించగా 24 మహిళలకు, 29 జనరల్‌గా ఉన్నాయి. జనరల్ స్థానాలు 121ఉండగా 58 మహిళకు, 63 జనరల్ స్థానాలుగా కేటాయించారు. 2268 వార్డుల్లో వందశాతం ఎస్టీ పంచాయతీల్లో 176 వార్డులు ఉండగా 88 మహిళకు, 88 జనరల్, ఇతర 53 ఎస్టీ వార్డుల్లో 18 మహిళలకు,

మిగతా 8వ పేజీలో..


జిల్లాలో సర్పంచ్ మహిళ స్థానాలు

మండలం	మొత్తం సర్పంచ్	ఎస్టీలు	ఎస్సీలు	బీసీలు	జనరల్
బోయినపల్లి	23	--	03	02	06
చందుర్తి	19	--	02	02	04
ఇల్లంతకుంట	35	--	04	04	09
గంభీరావుపేట	22	01	02	02	05
కోనరావుపేట	28	02	02	03	06
ముస్తాబాద్	22	--	02	02	05
రుద్రంగి	10	04	--	--	--
తంగళ్లపల్లి	30	--	03	04	07
వీర్నపల్లి	17	04	01	--	03
వేములవాడ	11	--	01	01	03
వేములవాడరూరల్	17	--	02	02	04
ఎల్లారెడ్డిపేట	26	02	02	02	06
మొత్తం	**260**	**13**	**24**	**24**	**58**

జిల్లాలో మహిళలకు కేటాయించిన వార్డులు

మండలం	మొత్తం వార్డులు	ఎస్టీలు	ఎస్సీలు	బీసీలు	జనరల్
బోయినపల్లి	212	--	23	20	49
చందుర్తి	174	04	15	21	37
ఇల్లంతకుంట	294	--	24	34	64
గంభీరావుపేట	202	10	15	23	41
కోనరావుపేట	238	14	19	23	46
ముస్తాబాద్	202	04	16	18	45
రుద్రంగి	86	29	01	04	07
తంగళ్లపల్లి	252	--	18	30	57
వీర్నపల్లి	132	31	06	03	20
వేములవాడ	104	--	10	11	24
వేములవాడరూరల్	146	--	13	14	32
ఎల్లారెడ్డిపేట	226	14	16	21	47
మొత్తం	**260**	**106**	**117**	**222**	**471**

చీప్ లిక్కర్ వద్దు గురూ..



- పంచాయతీల్లో మద్యానికి ‘బ్రాండ్’ ఇమేజ్
- ప్రారంభంలోనే మద్యం వ్యాపారులకు కిక్కు
- ఎల్లుండి నుంచి కొత్త మద్యం షాపులు ప్రారంభం
- ప్రారంభమైన లిక్కర్ కేటాయింపులు
- డిసెంబరు 17 వరకు పంచాయతీ ఎన్నికలు.. మద్యానికి ఫుల్ డిమాండ్
- జిల్లాలో 48 వైన్స్ షాపులు

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

ఓట్ల వేటలో మద్యం పంపిణీ సర్వసాధారణమే. మద్దతు కూడగట్టుకునే సమయం నుంచి నామినేషన్లు వేయడం, ప్రచారం, పోలింగ్ వరకు ఓటర్లను తమవైపు మలుచుకునే దిశగా ప్రధాన ఆయుధంగా మందు, మాంసం, దావత్‌లోనే ఎంచుకుంటారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామపంచాయతీల్లో ఎన్నిక హడావుడి మొదలైంది. జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఐదు మండలాల్లో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ కూడా శనివారం ముగుస్తుంది. పంచాయతీ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 17 వరకు అవుతుంది. ఇప్పటికే మొదటి విడతలోనే మద్యం అమ్మకాల జోరు పెరిగింది జిల్లాలో అభ్యర్థుల వెంట నాయకులు, మద్దతుగా వచ్చే ఓటర్లు తమ మద్యం బ్రాండ్‌ను కూడా మార్చారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో పొద్దంతా కష్టపడ్డ కూలీలు సాయంత్రం వేళల్లో బెల్ట్ షాపుల్లో చీప్ లిక్కర్‌తో సేద తీరేవారు. ఇప్పుడు గ్రామాల్లో చీప్ లిక్కర్ చిన్నబోతోంది. బ్లెండర్‌స్ప్రైడ్, 100పైపర్, టీచర్స్ వంటి మద్యాన్ని అడుగుతున్నారు. కొత్త రకం రుచులను ఆస్వాదించడానికి ఓటర్లు చూస్తుండడంతో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.

ప్రారంభంలోనే వ్యాపారులకు కిక్కు..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 48 మద్యం షాపులకు 2025-27 సంవత్సరానికి అక్టోబరు 27 లక్కీ డ్రా ద్వారా మద్యంషాపులను కేటాయించారు. జిల్లాలో 48 మద్యం దుకాణాలకు 1381 దరఖాస్తులు చేసుకొగా సిరిసిల్ల సర్కిల్లో 598 దరఖాస్తులు, వేములవాడ సర్కిల్ 354 దరఖాస్తులు, ఎల్లారెడ్డిపేట సర్కిల్ 429 దరఖాస్తులు వచ్చాయి. దీని ద్వారానే ఎక్సైజ్ రూ.41.43 కోట్ల ఆదాయం వచ్చింది. టెండర్లు దక్కని వారు గుడ్‌విల్ ఇచ్చి మద్య దుకాణాలను మళ్లీ కొనసాగించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన స్లాబ్ ప్రకారం డబ్బులు చెల్లించి లైసెన్సులు పొందిన వారికి లిక్కర్ కేటాయింపులు కూడా ప్రారంభమయ్యాయి. జిల్లాలో కొత్త షాపులు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అభ్యర్థులు భారీ ఎత్తున మద్యం కొనుగోలు చేసి పోలింగ్ ముందు వరకు డంప్ చేయడం ప్రతి ఎన్నికల్లో జరిగే తంతు. పంచాయతీ ఎన్నికలను ప్రధాన పార్టీలు కూడా ప్రతిష్టాత్మకంగా భావిస్తుండడంతో సర్పంచ్, వార్డుల్లో పోటీ తీవ్రంగానే ఉండడంతో మద్యానికి ఫుల్ డిమాండ్ ఉంటుందని భావిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ డిసెంబర్ 17 వరకు ప్రారంభంలోనే వ్యాపారులకు లాభాల కిక్కు వచ్చినట్లేనని చర్చించుకుంటున్నారు. ఇదే క్రమంలో పరిషత్, మున్సిపల్ ఎన్నికలు కూడా రానుండడంతో మద్యం వ్యాపారుల్లో ఉత్సాహం ఏర్పడింది.

ఎన్నికల ప్రచార ఖర్చులు నమోదు చేయాలి

- ఇన్‌చార్జి కలెక్టర్, ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్, ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదుపై సహాయ వ్యయ పరిశీలకులకు శిక్షణ ఇచ్చారు. ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వ్యయ పరిశీలకులు రాజ్‌కుమార్, నోడల్ అధికారి శేషాద్రి మాట్లాడుతూ ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సర్పంచ్, వార్డుసభ్యులు ఈ ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలని, 5వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ 2.50లక్షలు, 5వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ 1.50లక్షలని వెల్లడించారు. అలాగే 5వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ 50 వేలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామపంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ.30వేలని తెలిపారు. రూ 50వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లవద్దన్నారు. ప్రతి అభ్యర్థికి సంబంధించిన రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు. శిక్షణలో డీపీవో షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేసినట్లు ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో శుక్రవారం మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఆర్‌వో శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జడ్పీడిప్యూటీ సీఈవో గీత, డీపీవో షరీఫుద్దిన్, ఏవో రాంరెడ్డి, ఈడీఎం శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లెల్ల చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఎస్పీ



చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఎస్పీ మహేష్ బీ గితే

తంగళ్లపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఎస్పీ మహేష్ బి గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును పరిశీలించారు. ఎస్పీ మాట్లడుతూ తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలన్నారు. వెంట రూరల్ సీఐ మొగిలి ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - జిల్లా స్థాయి ఇన్‌స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



ఇన్‌చార్జి కలెక్టర్‌కు వివరిస్తున్న విద్యార్థులు

సిరిసిల్ల టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : సీవీ రామన్ అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ప్రణాళికల ప్రకారం ప్రయోగాలు చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం గీతనగర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్(ఆర్ఎస్‌బీవీపీ)విద్యా వైజ్ఞానిక ప్రదర్శన-2025 ప్రాజెక్ట్ కాంపిటేషన్‌ను(రెండు రోజులు) ముఖ్య అతిథి ఇన్‌చార్జి కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రారంభోత్సవంలో భాగంగా చేసిన నృత్యాలు ఆహ్వానితులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను ఇంచార్జి కలెక్టర్, అధికారులు ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులు చేసిన ఎగ్జిబిట్స్‌ను ఎలా తయారు చేశారు...? వాటి వల్ల వినియోగం ఏంటి...? కలిగే ఫలితాలు ఏంటీ...? అని అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతులలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని ప్రయోగాల ద్వారా పాఠ్యాంశాలపై అవగాహన వస్తుందన్నారు. జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడం కోసం కావాల్సిన స్థలం కోసం ప్రతిపాదనలను పంపాలని విద్యాధికారులను ఆదేశించారు. సైన్స్ పరికాలపై విద్యార్థులకు అవగాహన వచ్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు తయారు చేసిన సైర విద్యుత్, పవన విద్యుత్, థర్మోడైనమిక్స్ కిరణజన్య సంయోగ క్రియ విధానాలు ఆకర్షించాయి. అదే విధంగా ఇల్లంతకుంట పెద్దలింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ల్యాగల శ్రీలేఖ వైర్లెస్ ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు, గంభీరావుపేట దమ్మనపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిఇ మధుప్రియ ‘నా ఇన్నోవేషన్ దివ్యాంగన మిత్ర సానిటరీ నాప్కిన్ తయారు చేసి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మానవ అభివృద్ధికి సైన్స్ దోహదం

- జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సిలివేరి సంపత్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సంపత్‌కుమార్

సిరిసిల్ల టౌన్, నవంబరు 27 (ఆంధ్రజ్యోతి): మానవ అభివృద్ధికి సైన్స్ నిత్య నూతన ఆవిష్కరణలు చేస్తూ మానవాళికి ఎంతో దోహదపడుతుందని జిల్లా అధ్యక్షుడు సిలివేరి సంపత్‌కుమార్ అన్నారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రంగినేని ట్రస్టులో జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టు-2025 పోటీలను జిల్లా అధ్యక్షుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక 36 సంవత్సరాలుగా శాస్త్రీయ ప్రచారం చేస్తూ విద్యార్థులలో శాస్త్రీయా దృక్పథాన్ని నింపడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. జన విజ్ఞాన వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామరాజు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సైన్స్‌నే ప్రచారం చేస్తుందని అన్నారు. సీవీ రామన్ జయంతి సందర్భంగా చెకుముకి టాలెంట్ టెస్టులను నిర్వహిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, మూఢ నమ్మకాల నిర్మూలన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను, విద్యార్థులను చైతన్యపరుస్తోందన్నారు. జిల్లాలోని 13 మండలాల నుంచి విద్యార్థులు టాలెంట్ టెస్టుకు హాజరయ్యారన్నారు. విజేతలైన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమోంటోలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు బురక గోపాల్, శ్రీహరి, కార్యదర్శి రాజలింగం, కోశాధికారి మేడపట్ల కిషన్, రచయిత కందేపి రాణీప్రసాద్, మార్వాడి గంగరాజు, సందానందం, బాలరాజు, మద్దికుంట లక్ష్మన్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి
వాహన తనిఖీ సమయంలో అప్రమత్తంగా ఉండాలి
8

తల్లి మృతిని తట్టుకోలేక కుమారుడి ఆత్మహత్య

తంగళ్లపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): తల్లి మృతిని తట్టుకోలేక తనయుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు, బంధువుల కథనం ప్రకారం.. తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మంచికట్ల లలిత(56) సిరిసిల్ల పట్టణంలో మానేరు నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఇది తట్టుకోలేక కుమారుడు మంచికట్ల అభిలాష్(34) అదే మానేరు నదిలో దూకిఆత్మహత్య చేసుకున్నాడు. నాలుగేళ్ల క్రితం తండ్రి మంచికట్ల దేవరాజ్ ప్రమాదవశాత్తు మృతిచెందాడు. దేవరాజు పవర్‌లూం కార్మికుడిగా, లలిత బీడీ కార్మికురాలిగా పనిచేస్తూ కొడుకు, ఇద్దరు కూతుళ్లను పోషించారు. కుమారుడు అభిలాష్ కానిస్టేబుల్‌గా 2013 సంవత్సరంలో ఉద్యోగం సాధించాడు. ఈ క్రమంలో నాలుగేళ్ల క్రితం మంచికట్ల దేవరాజ్ మృతిచెందాడు. ఇద్దరు ఆడపిల్లల పెళ్లిల్లను తల్లి లలిత, కుమారుడు అభిలాష్‌లు చేశారు. వారం రోజులుగా లలిత మానసిక పరిస్థితి బాగాలేదని బంధువులు చెప్పారు. అభిలాష్ విధులకు హాజరై గురువారం ఇంటికి వచ్చేసరికి తల్లి కనిపించక పోవడంతో ఆందోళనకు గురయ్యాడు. మిత్రులతో కలిసి తల్లి ఆచూకీ కోసం వెతికారు. శుక్రవారం మధ్యాహ్నం సిరిసిల్ల ఎల్లమ్మ గుడి సమీపంలో మానేరు నదిలో లలిత మృతదేహం ఉన్నట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న అభిలాష్, మిత్రులతో కలిసి మానేరు నది తీరానికి చేరుకుని తల్లి మృతదేహాన్ని చూసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. బంధువులు, మిత్రులు ఓదారుస్తుండగానే ఒక్కసారిగా మానేరు నదిలోకి దూకాడు. మిత్రులకు ఈత రాకపోవడంతో కేకలు వేస్తుండగా అక్కడికి చేరుకున్న పోలీసులు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని రప్పించి గాలింపు చేపట్టారు. పట్టణ సీఐ కృష్ణతో పాటు సిబ్బంది, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం సుమారు రెండు గంటల పాటు గాలింపు చేపట్టిన తర్వాత అభిలాష్ మృతదేహం బయటపడింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

పంట పొలంపై అడవిపందుల దాడి



పంటను పరిశీలిస్తున్న అధికారులు

రుద్రంగి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పంట పొలాలపై అడవిపందులు దాడి చేశాయి. కంటి రెడ్డి అనే రైతుకు చెందిన ఎకరం వరి పంట నష్టం చేయడంతో సుమారు 50 వేల నష్టం జరిగిందని రైతు తెలిపారు. అడవిపందులు, జంతువులు తరచూ పంటపొలాలపై దాడి చేస్తున్నాయని, వాటివల్ల పంట నష్టం అవుతోందన్నారు. గతంలో అడవిపందుల దాడిలో చాలామంది రైతులకు గాయాలు అయ్యాయని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. అడవిపందుల దాడిలో నష్టపోయిన పంటను వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి పరిశీలించి నష్టపరిహారం కోసం సంబంధిత అధికారులకు నివేదిస్తామన్నారు.

విద్యార్థులకు స్కౌట్స్ శిక్షణ

- దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం పెంపు
- పీఎం శ్రీ మోడల్ స్కూళ్లలో యూనిట్ల ఏర్పాటు





ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లె కేజీబీవీలో స్కౌట్స్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు

ఇల్లందకుంట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవ, అంకితభావం పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వనుంది. శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం, ఉజ్వల భవిష్యత్‌కు ఈ శిక్షణ ఎంతగానో తోడ్పడనుంది. పీఎంశ్రీ మోడల్ స్కూల్, టీఆర్ఈఐఎస్ స్కూళ్లతో పాటు కేజీబీవీల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. వీటిలో ఇల్లందకుంట మండలంలోని మోడల్ స్కూల్‌లో 177 మంది విద్యార్థులు, కేజీబీవీలో 286 మంది విద్యార్థులకు విడతల వారీగా 64మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తారు. ఒక్కో విద్యార్థికి రూ.2 వేల చొప్పున నిధులు మంజూరు చేయగా నిర్వహణకు వెచ్చించనున్నారు.

● చురుకైన బాలికలకు ప్రాధాన్యం

కేజీబీవీల్లో 6వ తరతగతి నుంచి 9వ తరగతి బాలికలకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో అవకాశం కల్పిస్తారు. ఇందులో చురుకైన విద్యార్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కేజీబీవీ పాఠశాల నుంచి 32మంది విద్యార్థినిలతో యూనిట్లు ఏర్పాటు చేస్తారు. యూనిట్‌లో చేరే విద్యార్థునులకు ప్రత్యేక యూనిఫామ్ అందజేస్తారు. నిత్యం సాధన, కవాతు, సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తారు.

● ప్రతి ఏటా మూల్యాంకనం

స్కౌట్స్ అండ్ గైడ్స్ పనితీరును జిల్లా స్కౌట్స్ కమిషన్ ఏటా మూల్యాంకనం చేస్తారు. మూడేళ్ల శిక్షణ పూర్తయిన తర్వాత రాష్ట్ర గవర్నర్ సంతకంతో కూడిన సర్టిఫికెట్ అందజేస్తారు. నాలుగేళ్లు పూర్తయితే రాష్ట్రపతితో సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.

● పాఠశాలల్లో కూడా...

పీఎం శ్రీ పాఠశాలతో పాటు మోడల్ స్కూళ్లలో కూడా స్కౌట్స్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు వచ్చాయి. ఇల్లందకుంట మండలంలోని కేజీబీవీలో 32మంది, మోడల్ స్కూల్‌లో 32మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు.

● ప్రయోజనం ఇలా..

స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వం, పట్టు, జట్టు కృషి, నాయకత్వం, సమస్య పరి ష్కారం, విధి నిర్వహణ, క్రమశిక్షణ, సేవ విలువలు పెంపొందుతాయి. క్రమం తప్పకుండా సమాజసేవ ద్వారా పౌరసత్వాన్ని నిర్మిస్తుంది. వారాంతపు బహి రంగ కార్యకలాపాలు శక్తిని మెరుగుపరుస్తాయి. స్క్రీన్ టైం తగ్గించనున్నాయి. బాలికలు వెనుక బడిన నేపథ్యాల నుంచి వచ్చిన పిల్లల్లో సమా నత్వం పెరుగుతుంది. విద్యార్థులు సిబ్బందికి ప్రథ మ చికిత్స, అగ్ని భద్రత, విపత్తు, సంసిద్ధత, పాఠ శాల భద్రత, కసరత్తులో శిక్షణ ఇస్తారు. జీవ వైవి ధ్యం, మ్యాపింగ్, కిచెన్ గార్డెన్, నీటి ఆడిట్, వ్యర్థాల విభజన, వ్యవస్థల్లో పాల్గొనడం పర్యావరణ నిర్వహ ణలో భాగస్వామ్యం కానున్నారు.

విద్యార్థుల్లో సామాజిక సేవ అలవడుతుంది

– అయిలయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, టేకుర్తి



స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవ అలవడుతుంది. మోడల్ స్కూల్లో 16 బాలురు, 16మంది బాలికలను ఎంపిక చేయడం జరిగింది. దీనికి 64వేల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది.

విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందుతుంది

– లావణ్య, కేజీబీవీ స్పెషలాఫీసర్, శ్రీరాములపల్లె



విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఇవ్వడం ద్వారా దేశభక్తి పెంపొందుతుంది. అంతేకాకుండా క్రమశిక్షణ, అంకితభావం ఏర్పడుతుంది. కేజీబీవీలో 32మంది విద్యార్థులను ఎంపిక చేస్తాం. దీనికి నిధులు కూడా మంజూరయ్యాయి.

ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరి మృతి



రవీందర్‌రెడ్డి (ఫైల్)

ఇల్లంతకుంట, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : మండలంలోని తెనుగువారిపల్లె గ్రామానికి చెందిన వంచ రవీంద ర్‌రెడ్డి (42) అనే యువకుడు మృతిచెందాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. ద్విచక్రవాహనంపై సిద్దిపేటకు వెళ్లి స్వగ్రామానికి వస్తుండగా చిన్నకోడూరు మండలం గంగాపూర్ సమీపంలో రోడ్డుపై పోసిన వరిధాన్యం కుప్పపై వాహనం ఎక్కగా కిందపడి మృతిచెందాడు. మృతునికి భార్య సుప్రియ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రవీందర్‌రెడ్డి మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది.

బైక్‌ను ఢీకొట్టిన టిప్పర్

● ఒకరికి తీవ్ర గాయాలు

కాల్వశ్రీరాంపూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): లారీ, బైక్‌ను ఢీకొట్టడంతో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్జంపేట గ్రామానికి చెందిన బూర్క అశోక్ కాల్వశ్రీరాంపూర్‌లోని వార సంతలో కూరగాయలు కొనుగోలు చేసుకొని ద్విచక్రవాహనంపై మీర్జంపేటకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఇప్పలపల్లి గ్రామశివారులో ఓ టిప్పర్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో అశోక్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే అతన్ని 108లో ఆసుపత్రికి తరలించారు. ఎస్‌ఐ వెంకటేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నారు.

ఇంటర్వ్యూ ప్రాణం తీసింది

● 26 సంవత్సరాల ప్రతీకారం ● సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్పీ ● మాజీ నక్సలైట్ సిద్ధన్న హత్యోదంతం



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ మహేశ్ బి. గీతే

వేములవాడ టౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ఇంటర్వ్యూ మాజీ నక్సలైట్ ప్రాణం తీసింది. రూ.50వేలు ఇస్తే ఇంటర్వ్యూ ఇస్తానని చెప్పి పిలిచి ప్రాణం తీసుకున్నాడు. వేములవాడ మండలంలోని గుర్రవానిపల్లి ఎదురుగా ఉన్న అగ్రహారం గుట్టల్లో తంగళ్లపల్లి మండలంలోని గండిలచ్చక్కపేట గ్రామానికి చెందిన బల్లెపు నర్సయ్య అలియాస్ సిద్ధన్న హత్యకు గురైంది తెలిసిందే. సిద్ధన్న హత్య విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల వేములవాడకు చేరుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వేములవాడ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదుచేసి సిద్ధన్న మృతదేహానికి పంచనామా అనంతరం ఏరియా ఆసుపత్రికి తరలించామని టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడంతో గండిలచ్చపేటకు తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్పీ మహేష్ బి. గీతే సందర్శించి పరిశీలించారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో ఉన్న కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడారు. 1990లో పీపుల్స్‌వార్ దళ సభ్యుడిగా చేరిన సిద్ధన్న దళ కమాండర్ స్థాయికి ఎదిగాడు. 2004లో పోలీసులకు లొంగిపోయి స్వగ్రామమైన గండిలచ్చపేటలో వ్యవసాయం చేసుకుంటున్నాడు. బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో ఓ యూట్యూబ్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ ప్రాణాలను బలిగొంది.

● తండ్రి హత్యకు తనయుడి ప్రతీకారం

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన జక్కుల అంజయ్య ఇన్‌ఫార్మర్ పేరిట ఏప్రిల్ 9, 1999న అప్పటి పీపుల్స్‌వార్ నక్సలైట్ల చేతిలో హత్యకు గురయ్యాడు. దీంతో అంజయ్యకు కుటుంబం వీధినపడింది. అప్పటినుంచి అతడి భార్య, పిల్లలు జగిత్యాలలోనే ఉంటు న్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ చానల్‌కు పీపుల్స్‌వార్ మాజీ దళకమాండర్ హోదాలో సిద్ధన్న ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ ఇంటర్వ్యూను చూసిన అంజయ్య కుమారుడు సంతోష్ తన తండ్రి హత్యకు కారణమైన సిద్ధన్నను హతమార్చాలని పథకం వేశాడు. వారం రోజుల క్రితం ఓ యూట్యూబ్ విలేకరిగా సిద్ధన్నకు ఫోన్‌చేసి పరిచయం చేసుకున్నాడు. ఇంటర్వ్యూ ఇవ్వాలని సిద్ధన్నను రెండు మూడు సార్లు కోరినప్పటికీ వీలుకాదని చెప్పిన సిద్ధన్న గురువారం ఇంటర్వ్యూకు వీలవుతుందని చెప్పగానే సంతోష్ జగిత్యాల నుంచి వెంటనే గురువారం సాయంత్రం 5గంటలకు సిరిసిల్లకు చేరుకున్నాడు. జనాల మధ్య సక్రమంగా రాదని గుట్టలు, చెట్లు ఉంటే ఇంటర్వ్యూ బాగుంటుందని సిద్ధన్నను నమ్మించి అగ్రహారం గుట్టల్లోకి తీసుకు వచ్చాడు. అప్పటికే పథకం ప్రకారం సిద్ధన్నకు కల్లు తాగించి బండరాయి తలపై ఎత్తివేసి దారుణంగా హత్యచేశాడు. ఆ తర్వాత మరో బండరాయిని తలపై వేసి సిద్ధన్న చనిపోయినట్లు నిర్ధారించుకొని నేరుగా అగ్రహారం నుంచి జగిత్యాలకు వెళ్లి పోలీసులకు లొంగిపోయాడు. ఆ తర్వాత వేములవాడ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

స్వగ్రామం చేరిన సిద్ధన్న మృతదేహం

– దుబాయ్ నుంచి బయలుదేరిన కుమారుడు

తంగళ్లపల్లి: హత్యకు గురైన తంగళ్లపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామానికి చెందిన బల్లెపు నర్సయ్య అలియాస్ సిద్ధన్న మృతదేహం శుక్రవారం స్వగ్రామానికి చేరింది. సిద్ధన్నకు ఇద్దరు భార్యలు పోచవ్వ, ఎల్లవ్వలు, ఇద్దరు కుమారులు అశోక్, నరేశ్, ఒక కూతురు పద్మ ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు అశోక్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్లాడు. తండ్రి హత్యకు గురైన విషయం తెలుసుకున్న కుమారుడు దుబాయ్ నుంచి స్వగ్రామానికి బయలుదేరాడు. శనివారం సిద్ధన్న అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

ఆర్టీసీ స్థలం ఆక్రమించే యత్నం.. ఆరుగురిపై కేసు



వివరాలు తెలుసుకుంటున్న ఎస్సై చిరంజీవి

కోరుట్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ డిపో స్థలాన్ని కబ్జా చేయయానికి ప్రయత్నించిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి శుక్రవారం తెలిపారు. ఆర్టీసీకి సంబంధించిన స్థలంలో రెండు రోజుల నుంచి కోరుట్ల పట్టణానికి చెందిన ఆరుగురు వ్యక్తులు చదును చేసి నిర్మాణం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. డిపో మేనేజర్ మనోహర్ ప్రశ్నించంగా వారు దురుసుగా ప్రవర్తిచడంతో మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు స్థలం వద్దకు వెళ్లి ఎస్ఐ చిరంజీవి పరిశీలించారు. సరైన దస్తవేజులు లేకపోవ డంతో డిపో మేనేజర్ మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణానికి చెందిన పసుల చిన్ననర్స య్య, అతని భార్య వనిత, అతని కొడుకు నాగరాజు, అంబేద్కర్ నగర్‌కు చెంది న మాగోని మహేందర్, ఆకుల ఆనంద్, పాముల వెంకటరమణలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి వివరించారు.

కోరుట్ల బల్దియాలో విజిలెన్స్ తనిఖీ



తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

కోరుట్ల నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బల్దియాలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. శుక్రవారం కార్యాలయంలోని వివిధ విభాగంలో అధికారులు ఏకకాలంలో దాడులను నిర్వహించి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. రిజిస్టర్ బుక్, వాహనాల మరమ్మతులు, డీజిల్ కొనుగోలు బిల్లులకు సంబంధించిన రికార్డులను విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్‌తో పాటు మున్సిపల్ సిబ్బందిని వివిధ అంశాలపై విచారించారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపారు. విజిలెన్స్ తహసీల్దార్ దినేష్ ఉన్నారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు : ఒకరి మృతి

పెద్దపల్లి రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి గ్రామశివారులో శుక్రవారం ఉదయం అతివేగంగా వస్తున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అందుగులపల్లి గ్రామానికి చెందిన పిడుగు గోపాల్(45) ద్విచక్రవాహనంపై ధర్మారం ఎక్స్‌రోడ్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పెద్దపల్లి వైపు నుంచి గోదావరిఖని వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న పిడుగు గోపాల్ కిందపడగా తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు.

శంభునిపల్లి శివారులో మృతదేహం లభ్యం

హత్య చేసి గోనె సంచిలో చుట్టినట్లు పోలీసుల గుర్తింపు

జమ్మికుంట రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం శంభునిపల్లి-తనుగుల గ్రామాల మధ్య శుక్రవారం ఓ మృతదేహం లభ్యమైంది. హత్య చేసి మృతదేహాన్ని గోనె సంచిలో చుట్టి రోడ్డు పక్కన పత్తి చేనులో పడేసినట్లు పోలీసులు గుర్తించారు. రోడ్డు వెంట దుర్వాసన వస్తుండటంతో స్థానికులకు అనుమానం వచ్చి చూశారు. గోనెసంచిలో మృతదేహం ఉన్నట్లు కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. హుజూరాబాద్ ఏసీపీ మాధవి, పట్టణ సీఐ ఎస్ రామకృష్ణగౌడ్, ఎస్ఐలు క్రాంతికుమార్, సతీష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ ఎదుట గోనె సంచుల నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. అప్పటికీ రెండు, మూడు రోజులు గడిచిపోవడంతో మృతదేహం పూర్తిగా కుళ్లిపోయింది. తీవ్రగాయాలైన ఆనవాళ్లు సైతం కనిపించాయి. మృతుడు 30-35సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నట్లు గుర్తించారు. చెవిపోగు, మెడలో సిల్వర్ కలర్ చైన్, కుడి చేతికి దేవుడి కంకణాలు, ఎడమ చేతికి రెడ్ కలర్ బ్యాండ్, బ్లాక్ కలర్ బ్యాండ్ ధరించి ఉన్నాయి. ఈ ఆనవాళ్లు కలిగిన వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని పోలీస్‌లు కోరారు. క్లూస్ టీం మృతదేహం నుంచి కొన్ని శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు తరలించారు.

డాగ్ స్క్వాడ్ సంఘటన స్థలం నుంచి పరిమల సొసైటీ రోడ్ వైపు కలివిడిగా తిరిగింది. హంతకులు ఎక్కడో హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడకు తీసుకు వచ్చి పడేసి, ఆ తర్వాత పరిమల సొసైటీ రోడ్డులో సాఫీగా మద్యం సేవించినట్లు తెలుస్తోంది. డాగ్‌స్క్వాడ్ ఖాళీ మద్యం బాటిళ్లు ఉన్న వద్ద ఎక్కువ సేపు గడుపడం వల్ల పోలీసులు అనుమా నం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిగా కుళ్లిపోయిన మృతదేహానికి సంఘటన స్థలం వద్ద పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఫ్లెక్సీ తొలగించారని నిరసన



నిరసన తెలుపుతున్న మృతురాలి కుటుంబ సభ్యులు

కొడిమ్యాల, నవం బరు 28(ఆంధ్ర జ్యోతి): తమ కూతురు తిప్పరవేని మధుశ్రీ శ్రద్ధాంజలి ఫ్లెక్సీని పంచాయతీ సిబ్బంది తొలిగించారని మండల కేంద్రానికి చెందిన తిప్పరవేని మమత నాగరాజు దంపతులు, కుటుంబ సభ్యులు శుక్రవారం సాయంత్రం కొడిమ్యాల కోనాపూర్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదానికి గురై తమ కూతురు మృతిచెందిన బాధలో ఉంటే పంచాయతీ సిబ్బంది ఫ్లెక్సీ తొలించడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఫెక్సీల తొలిగింపులో భాగంగా కొడిమ్యాల గ్రామపంచాయతీ సిబ్బంది ఎన్నికల్లో పాల్గొనే నాయకుడి ఫొటోతో పాటుగా, పలువురు యువకులతో కలిసి ఉన్న ఫ్లెక్సీని తొలిగించకుండా మృతి చెందిన తమ కూతురు ఫ్లెక్సీ ఎందుకు తొలిగించారని అరగంట సేపు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ సౌందర్య, పోలీసులు, గ్రామ కార్యదర్శి ఎల్ వంశీవర్దన్ సంఘటన స్థలానికి వచ్చి వారిని సమదాయించారు. అనంతరం శ్రద్ధాంజలి ఫ్లెక్సీ తిరిగి ఏర్పాటు చేయించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అభ్యంతరం తెలిపిన ఫొటోలతో ఉన్న ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ సిబ్బంది తొలిగించారు. దీంతో మృతురాలి కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

108 అంబులెన్స్ తనిఖీ

ధర్మారం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 108 అంబులెన్స్‌ను శుక్రవారం జిల్లా కో-ఆర్డినేటర్ కుమారస్వామి తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో ఉన్న మందుల సమాచారం తెలుసుకున్నారు. మెడికల్ ఎక్విప్మెంట్స్ పనితీరుతో పాటు రికార్డులను పరిశీలించారు. ఎమర్జెన్సీ కేసులకు వెంటనే స్పందించాలని ఈఎంటీ ఆరే సతీష్, పైలట్ శ్రీనివాస్‌కు సూచించారు. ధర్మారం, జూలపల్లి మండలాల ప్రజలు అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెద్దూర్ డబుల్ బెడ్‌రూం కాలనీవాసుల నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న డబుల్‌బెడ్‌రూం కాలనీవాసులు

సిరిసిల్ల రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ శివారులోని డబుల్ బెడ్‌రూం కాలనీలో నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీ మహిళలు శుక్రవారం ఖాళీ బిందెలతో ఆందోళన చేశారు. వారానికి ఒక్కసారి మిషన్‌భగీరథ నీరు వస్తోందని, సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూం కాలనీని బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ నాయకులతో కలిసి సందర్శించారు. కాలనీలో సమస్యలను తెలుసుకున్నారు. శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దూర్ శివారులో 450 డబుల్ బెడ్‌రూంలను నిర్మించి ఎలాంటి వసతులు లేకుండా లబ్ధిదారులకు ఇవ్వడంతో అక్కడ నివాసం ఉంటున్న వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిపై మున్సిపల్ అధికారులతోపాటు జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కాలనీలో అన్ని వసుతులతో పాటు నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. లేకుంటే మున్సిపాలిటీ ఎదుట కాలనీ ప్రజలతో తరలివచ్చి ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సూరం వినయ్, రచ్చరాహుల్, దేవరాజు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ మాజీ కార్పొరేటర్ భార్య మృతి



కుర్ర తిరుమల(ఫైల్

కరీంనగర్ క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి భరించలేక ఎలుకల మందుతాగిన మాజీ కార్పొరేటర్ భార్య కుర్ర తిరుమల(40) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని కిసాన్‌నగర్‌కు చెందిన తిరుమల కడుపునొప్పి భరించలేక ఈ నెల 26న ఎలుకల మందు తాగింది. వెంటనే ఆమె భర్త కుర్రతిరుపతి ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. తిరుమల సోదరుడి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దుబాయ్‌లో రోడ్డు ప్రమాదం

● లక్ష్మీపూర్ వాసి మృతి



గంగాధర్ (ఫైల్)

గొల్లపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి కోసం దుబాయ్‌కి వెళ్లిన గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గడప గంగాధర్ (45) ఈ నెల 16న దుబాయ్‌లో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఉన్న ఊరిలో ఉపాధి కరువై ఉపాధి కరువై 18 నెలల క్రితం అప్పులు చేసి గంగాధర్ దుబాయ్ వెళ్లాడు. అక్కడి ఓ ప్రైవేట్ కంపెనీలో కారు డ్రైవర్‌గా పనిచేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈ నెల 16న పనులు ముగించుకుని రూంకు వస్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు ట్రక్కు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. దీంతో అక్కడి పోలీసులు గుర్తు తెలియని మృతదేహంగా భద్రపరిచారు. తోటి మిత్రులు 18 రోజుల అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడికి భార్య లక్ష్మీ, కుమారుడు మహేందర్, కుమార్తె ఆదా ఉన్నారు. మృతదేహంను త్వరగా స్వగ్రామానికి పంపించాలని, బాధిత కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

సర్పంచ్ ఎన్నికలకు 30 గుర్తులు

చొప్పదండి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తులను విడుదల చేసింది. సర్పంచ్ అభ్యర్థుల కోసం 30, వార్డు సభ్యులకు 20 గుర్తులను కేటాయించింది.

● సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు

చెప్పులు, చెత్తడబ్బా, బెండకాయ, కొబ్బరితోట, టూత్ పేస్ట్, కత్తెర, ఉంగరం, బ్యాట్, ఫుట్‌బాల్, పర్సు, టీవీ రిమోట్, స్పానర్, బ్లాక్ బోర్డు, డైమండ్, బకెట్, డోర్ హ్యాండిల్, టీ జల్లెడ, చేతికర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, బ్యాట్స్‌మెన్, మనిషి తెరచాపతో పడవ, బిస్కెట్, గాలి బుడగ, క్రికెట్ స్టంపులు, చైన్, వేణువు కేటాయించగా వార్డు సభ్యులకు అదనంగా మరో 20 గుర్తులను కేటాయించింది.

28 మంది బైండోవర్

కరీంనగర్ క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో రూరల్ మండలంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్న వారితోపాటు ఎన్నికల్లో కేసులు నమోదైన పాత నేరస్థులు, రౌడీ షీటర్లు 28 మందిని శుక్రవారం బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా తహసీల్దార్ ఎదుట హాజరుపరిచినట్లు, లక్ష రూపాయల సొంత పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.

ఇద్దరికి గాయాలు

మల్యాల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. కొండగట్టుకు చెందిన మనోజ్‌గౌడ్ ద్విచక్రవాహనంపై జగిత్యాల వెళ్తున్నాడు. ఎదురుగా వస్తున్న గోగుల రవి ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి.



● దక్షతకు నియమాలతో కూడిన దీక్షలు
● పవిత్ర పదునెట్టాంబడి అధిరోహణ
● శబరిమల యాత్ర... జాగ్రత్త..

స్వామియే శరణం అయ్యప్ప

కరీంనగర్ కల్చరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్వామియే శరణం అయ్యప్ప... అంటూ శరణుఘోషలు, భజనలతో పులకరిస్తూ కొనసాగించే అయ్యప్ప దీక్ష పవిత్రమైంది. కఠినమైంది. అనేక నియమ నిబంధనలతో కూడుకున్నది. దీక్షాధారి ఆధ్యాత్మిక, క్రమశిక్షణాయుత జీవితానికి అలవాటు పడుతాడు. దేహమే దేవాలయం, పరిశుభ్రతే పరమాత్మ అని నమ్మి దేహంతో పాటు ఇల్లు, పరిసరాలు, ఆలయాలు శుద్ధిగా ఉంచుకుంటూ దీక్షలు కొనసాగిస్తే దక్షత పెరుగుతుంది. ఆరోగ్యం, ఆధ్యాత్మికత, ప్రశాంతత, సరికొత్త జీవన విధానం ఏర్పడుతాయి. దీక్షల్లో స్థాయిలను బట్టి కన్నె, కత్తి, గంట, గద, గురు స్వాములుగా వ్యవహరిస్తుంటారు. ఏ స్థాయి స్వామి అయినా ప్రతి దీక్షాపరుడు అయ్యప్ప ప్రతిరూపంగా భావిస్తుంటారు. తొలిసారి దీక్షను స్వీకరించే వారు తల్లి లేదా గురుస్వామి చేతుల మీదుగా స్వీకరిస్తారు. దీక్షా కాలంలో నియమ నిబంధనలు, శబరిమల యాత్రా జాగ్రత్తలు తప్పకుండా పాటించాల్సిందే. వాటిని తెలుసుకుందాం.

● దీక్షా నియమాలు



- దీక్షాపరుడు పీఠాన్ని ఏర్పాటు చేసుకోవాలి.
- నలుపు రంగు దుస్తులు ధరించాలి. సంప్రదాయాలను అనుసరించి తిరుమణి, శ్రీచూర్ణం, విభూతి, చందనం, గంధం, కుంకుమ బొట్టు ధరించాలి.
- రెండు పూటలు నిత్య ఆరాధన చేయాలి. తొలిసారి దీక్ష తీసుకున్న వారు పెద్ద పాదం నడవాలి. ప్రతీసారి నడవవచ్చు.
- ఒకే పూట అన్నం, రెండో పూట అల్పాహారం స్వీకరించాలి.
- భూ శయ్య, బ్రహ్మచర్యం పాటించాలి. ఆధ్యాత్మిక పుస్తకాలు చదవాలి.
- పాద రక్షలు ధరించరాదు.
- రక్త సంబంధీకులు, పాలివాళ్ల మరణిస్తే మాల విసర్జన చేయాలి.
- అయ్యప్ప ధ్యానంలో గడపాలి.

● పదునెట్టాంబడి విశేషాలు...

వేద, పురాణ, ఇతిహాసాల్లో ఎన్నో విశేషాలున్నాయి. శబరిమలలో ఆలయానికి వెళ్లాలంటే 18 మెట్లు ఎక్కాలి. ఆ మెట్ల సోపానాన్నే పదునెట్టాంబడి అంటారు. కార్తిక మాసంలో దీక్ష చేపట్టిన దీక్షాపరులు పదునెట్టాంబడిని అధిరోహించి అయ్యప్ప స్వామిని దర్శిస్తారు. సన్నిధానం 18 గొప్ప పర్వతాల మధ్య ఉన్నందుననే 18 మెట్లు వచ్చాయని చెబుతారు.



నియమ నిబంధనలు పాటించాలి

- శ్రీభాష్యం శ్రీనివాసాచార్య గురుస్వామి



దీక్షాధారులు నియమ నిబంధనలు పాటించాలి. ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత ముఖ్యం. భక్తిభావన, ఆధ్యాత్మిక చింతన అవసరం. ఇతరులపై ప్రేమ, సోదరభావం, సహనం, గౌరవం, ఆదరాభిమానాలతో మెలగాలి. మనసారా స్వామిని మదిలో నిలుపుకోవాలి.

ఉమ్మడి జిల్లా పీడీఎస్‌యూ కార్యవర్గం

కరీంనగర్ టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా లోకిని రమేశ్, కూతాటి రాణాప్రతాప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీడీఎస్‌యూ నాల్గవ మహాసభల అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన కమిటీని ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కెంసారపు రవితేజ, అంగడి దేవేందర్, ఎండి అస్లామ్, జిల్లా సహాయ కార్యదర్శిగా మేడొడ్డి అజయ్, బుసారపు దిలీప్, అంగిడి దేవేందర్, జిల్లా కోశాధికారి కొయ్యడ రాకేశ్‌తోపాటు 19 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు పీడీఎస్‌యు జాతీయ నాయకులు పి.మహేశ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వి శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్, రాణాప్రతాప్ మాట్లాడుతూ పెండింగ్ ఫీజు రీఎంబర్సుమెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతూ జిల్లాలో పీడీఎస్‌యును మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు మొలుగూరి రాజేశ్, లక్ష్మన్, బొతుకూరి చందు, పాడిశెట్టి అశోక్, కుర్ర అజయ్, సుంకరి హర్షవర్ధన్ పాల్గొన్నారు.

దుకాణాలను తనిఖీ చేసిన పోలీసులు

కొడిమ్యాల, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని దకాణాలను ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం రాత్రి కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీ చేసారు. కొడిమ్యాల బస్టాండ్, అంగడిబజార్‌తో పాటుగా ఇతర ప్రధానమైన ప్రదేశాలలో బాంబ్ డిటెక్షన్ టీంతో తనిఖీ చేసారు. కిరాణం దుకాణాలను, టేలాలను ప్రత్యేకంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్. సందీప్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో తనిఖీ చేసామన్నారు. యువత మత్తు పదార్థాలకు రవాణాను అరికట్టడానికి సహకరించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువతను కోరారు. ఎస్సై వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శ్రీరాంసాగర్‌లోకి స్వల్పంగా నీరు

జగిత్యాల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం స్వల్పంగా నీరు వస్తోంది. ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి 1,338 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నుంచి సరస్వతీ కాలువ ద్వారా 650 క్యూసెక్కులు, తాగు నీటి అవసరాల కోసం మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 457 క్యూసెక్కుల నీరు పోతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 80.501 టీఎంసీలు కాగా అంతే స్థాయి నీటి మట్టంతో ప్రాజెక్టు నిండుకుండలా ఉంది. ప్రాజెక్టులోకి ఈ యేడాది జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకు 948.168 టీఎంసీల నీరు వచ్చి చేరగా, ప్రాజెక్టు నుంచి 880.455 టీఎంసీల నీరును దిగువకు వదిలారు.

వేములవాడలో భక్తుల రద్దీ

● ఎల్‌ఈడీ స్క్రీన్‌పై రాజన్న దర్శనం

వేములవాడ టౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారిని ఎల్‌ఈడీ స్క్రీన్‌పై భక్తులు దర్శించుకున్నారు. శుక్రవారం దాదాపు 10వేలమంది భక్తులు వేములవాడకు తరలివచ్చారు. ఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు కోడెల మొక్కులు చెల్లించి అభిషేకం, అన్నపూజ, కళ్యాణాలు, ఇతర అర్జిత పూజలను నిర్వహించారు. ఎల్.ఇ.డి స్క్రీన్‌లో రాజన్నను దర్శించుకున్న భక్తులను ఆలయ ఇవో రమాదేవి ఆలయ ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. ఎల్.ఇ.డిలో స్వామివారి దర్శనం ఎలా ఉందని భక్తులను అడిగితే బాగుందని చెప్పారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయంలో అమ్మవారికి భక్తులు బోనం సమర్పించారు.



ఎల్‌ఈడీ స్క్రీన్‌పై రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

మానకొండూర్‌లో రైతుల రాస్తారోకో

మానకొండూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్‌లోని మార్కెట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో మోసాన్ని నిరసిస్తూ రైతులు శుక్రవరాం ఆందోళనకు దిగారు. కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. స్థానిక సీఐ సంజీవ్ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. ఒక్కో బస్తాలో 40.600 కిలోలు తూకం వేయాల్సి ఉండగా నిర్వాహకులు బస్తాకు 43 కిలోల తూకం వేస్తున్నారని రైతులు వివరించారు. దీంతో సంబంధిత అధికారులతో మాట్లాడి నిబంధనల ప్రకారం తూకం వేయాలని సూచించారు. అనంతరం రైతులు రాస్తారోకో విరమించారు.



మానకొండూర్‌లో రాస్తారోకో చేస్తున్న రైతులు

సర్పంచ్ పదవి కోసం పెళ్లి

● ఓటరు లిస్టులో పేరు నమోదు కాకపోవడంతో నిరాశ

గంగాధర, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్ పదవి చేపట్టి గ్రామానికి సేవ చేయాలనే ఆలోచనలో ఉన్న ఓ యువకుడు హుటాహుటిన పెళ్లి చేసుకున్నాడు. అదే రోజు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఓటరు లిస్టులో భార్య పేరు నమోదు చేసుకునే వీలు లేకుండా పోయింది. ఎంతో ఆశతో సర్పంచ్‌గా పోటీ చేద్దామని పెళ్లి చేసుకున్న దంపతులకు నిరాశే మిగిలింది. గంగాధర మండలం నాగిరెడ్డిపూర్ గ్రామం సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ మహిళకు రిజ్వర్ చేశారు. గ్రామానికి చెందిన అవివాహితుడైన ముచ్చె శంకర్ తనకు అవకాశం లేకపోవడంతో హుటాహుటిన వచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోహెడ మండలానికి చెందిన యువతిని ఈనెల 24న పెళ్లి చేసుకున్నాడు. ఆమెను ఓటరు లిస్టులో చేర్పించి సర్పంచ్‌గా పోటీ చేయించుదామనుకున్నాడు. అదే రోజు సాయంత్రం ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. దీంతో శంకర్ భార్య పేరు ఓటరు లిస్టులో చేర్పించే అవకాశం లేకుండా పోయింది. సర్పంచ్‌గా పోటీ చేద్దామనుకున్న ఆ దంపతులకు నిరాశే మిగిగింది.



శంకర్ దంపతుల పెళ్లి ఫొటో

రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్టుకు ఎంపిక

పెగడపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): చెకుముకి టాలెంట్ టెస్టు పోటీల్లో పెగడపల్లి మండలంలోని నామాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి సులోచన తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ జనవిజ్ఞాన వేదిక చెక్‌ముకి సైన్స్ సంబరాలు 2025లో భాగంగా శుక్రవారం నిర్వహించిన టాలెంట్ టెస్టులో జిల్లాస్థాయిలో పలు మండలాల నుంచి పాల్గొన్న విద్యార్థులతో పోటీపడి నామాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎం శ్రీవర్ష, ఎ చైత్ర, సీహెచ్ సుస్మిత ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థినులను అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఈవో రాము అభినందించారు.

కోటేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

● రూ. 2,73,695 ఆదాయం

వెల్గటూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయం హుండీని శుక్రవారం లెక్కించారు. కార్తీక మాసం ముగిసిన సందర్భంగా హుండీ లెక్కించగా 2,73,695 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కాంతారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో స్వామి వారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల భక్తులతో పాటు, ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు తరలివచ్చినట్లు తెలిపారు. గోదావరి నదిలో పవిత్ర స్నానాలు ఆచరించిన భక్తులు కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారని అన్నారు. కోటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నిచర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ రాజా మొగిలి, ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్ బుద్దె రవి, దేవి లావణ్య, అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ, అన్వేష్ శర్మ, భక్తులు, వెల్గటూర్ సేవా బృందం పాల్గొన్నారు.

కోతిని పట్టు.. సర్పంచ్ సీటు కొట్టు

● పంచాయతీ ఎన్నికల్లో 'కోతి' తిప్పలు
● వానరాల బెడద తీర్చినవారికే ఓట్లు
● గ్రామాల్లో తీర్మానాలు

జగిత్యాల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే వారికి కోతులు కొత్త తిప్పలు తెచ్చిపెడుతున్నాయి. గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకు ఎక్కువవుతోంది. దీంతో పలు గ్రామాల్లో కోతుల బెడద తీరిస్తేనే ఓట్లేస్తామంటూ ఓటర్లు అంటున్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లాలోని పలు గ్రామాల్లో రోడ్లు, మురికి కాలువలు, విద్యుత్, మంచినీరు, పారిశుధ్యం వంటి సమస్యలను పక్కనబెట్టి కోతులను వెల్లగొడతాం.. ఓట్లేయ్యండి అంటూ ఆశావహులు ప్రచారం మొదలుపెడుతున్నారు. పలు గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుడి స్థానాలకు పోటీచేసే వారు కోతుల సమస్యే ప్రధానంగా ఎజెండాగా ప్రచారంలో దిగుతున్నారు. కోతుల సమస్య తీర్చేవారినే సర్పంచ్‌గా కానీ, వార్డు సభ్యునిగా కానీ గెలిపిస్తామంటూ ఓటర్లు కూడా తెగేసి చెబుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీచేసే ఆశావహులు కూడా కోతులను పట్టించే పనులపై దృష్టిపెట్టారు. తమను గెలిపిస్తే కోతుల సమస్యను నివారిస్తామని హామీ ఇస్తున్నారు. పలు గ్రామాల్లో ముందుగానే అనధికార తీర్మానాలు చేసుకుంటున్నారు.



● ఎక్కువయిన దాడులు..

గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎక్కడ చూసినా కోతుల బెడద ఎక్కువైంది. జిల్లాలో వేల సంఖ్యలో కోతులున్నాయని అంచనా ఉంది. చిన్నా, పెద్ద అన్న తేడా లేకుండా కోతులు దాడులు చేస్తున్నాయి. కోతుల దాడిలో గాయపడటంతో పాటు గుంపుగా దాడి చేయడంతో త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంటున్న సంఘటనలూ ఉన్నాయి. సంవత్సరానికి వంద మందికి పైగా గాయపడుతుండగా, చికిత్స కోసం వేల రూపాయల్లో వ్యయం చేస్తున్నారు. పంట పొలాలను ఇష్టారీతిన నాశనం చేసి రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయి.

● తలకు మించిన భారం..

కోతులను పట్టుకోవడానికి మంకీ క్యాచర్లు ఒక్కో కోతికి వెయ్యి రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారు. అసలే నిధుల కొరత ఉండడంతో చేసేదేమీలేక అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఓటర్లు కూడా తమ సమస్య పరిష్కారానికి పంచాయతీ ఎన్నికలే సరయైన దిగా భావిస్తున్నారు. కోతుల సమస్య తీర్చిన వాళ్లకే తమ ఓట్లు వేస్తా మంటూ షరతులు విధిస్తుండడంతో అభ్యర్థులు కూడా ఆ పనిలో పడ్డారు.

కృత్రిమ మేధస్సుపై జాతీయ సదస్సు



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎస్‌యూ వీసీ ఉమేష్‌కుమార్

గణేశ్‌నగర్, నవంబరు28 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 4, 5 ఫిబ్రవరి 2026న 'భారత ఆర్థిక వ్యవస్థపై కృత్రిమ మేధస్సు ప్రభావం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కన్వీనర్ అర్థశాస్త్ర విభాగాధిపతి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కోడూరి శ్రీవాణి మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థపై కృత్రి మ మేధస్సు ప్రభావం దాని పర్యవసానాలు అనే అంశాలపై మేధావులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ,పరిశో ధకులు, విద్యార్థులు డిసెంబర్ 30లోపు వ్యాసాలను పంపిం చవచ్చని తెలిపారు. ఉత్తమమైన వ్యాసాలను జర్నల్స్‌లో ప్రచురించనున్నట్లు తెలిపారు.

ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

ధర్మారం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో మూడు రోజులుగా జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు వేడుకకు హాజరైన జిల్లా విద్యాధికారి శారద జిల్లా యువజన క్రీడ అధికారి ఏ సురేష్‌తోకలిసి విజేతలకు బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని 10ఉమ్మడి జిల్లాల నుంచి 244మంది ఈ టోర్నీలో పోటీపడగా లీగ్, సెమీ ఫైనల్స్ అనంతరం ఆరు జట్లు ఫైనల్‌కు చేరాయి. శుక్రవారం ఉదయం జరిగిన ఫైనల్ మ్యాచుల్లో బాలుర విభాగంలో ఖమ్మం జట్టు మొదటిస్థానం సాధించగా, బాలికల విభాగంలో నిజామాబాద్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. బాలుర విభాగంలో రెండో స్థానంలో వరంగల్ జట్టు సాధించగా మూడవస్థానంలో రంగారెడ్డి జట్టు నిలిచింది. బాలికల విభాగంలో రెండవ స్థానం మహబూబ్‌నగర్ జిల్లా జట్టు సాధించగా మూడవ స్థానాన్ని కరీంనగర్ దక్కించుకుంది. పోటీల నిర్వహణకు కృషిచేసిన ఎంఈవో ప్రభాకర్‌ను, టోర్నమెం ట్ ఆర్గనైజర్ బైకని కొమురయ్యను పలువురు అభినందించారు.



విజేతలకు బహుమతుల ప్రదానం

రోడ్డు పనులు చేపట్టాలని రాస్తారోకో

మానకొండూర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మానకొండూర్-జమ్మికుంట ప్రధాన రహదారి అన్నారంలో నిలిచిపోయిన రోడ్డు పనులను చేపట్టాలని గ్రామస్థులు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. దీంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక సీఐ సంజీవ్ అక్కడికి చేరుకొని ఆందోళన విరమింపజేశారు. అనంతరం కాంట్రాక్టర్‌తో మాట్లాడి రోడ్డు పనులు చేపట్టాలని సూచించారు మాజీ సర్పంచ్ పప్పు ఆనంద, మాజీ వార్డు సభ్యుడు మేడి కొండయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర చెస్ జట్టు మేనేజర్‌గా రాజమల్లయ్య

కొడిమ్యాల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్(పీడీ) బూట్ల రాజమల్లయ్యను రాష్ట్ర చెస్ జట్టుకు మేనేజర్‌గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి డాక్టర్ ఎ ఉషారాణి ఉత్తర్వులు జారీ చేశారు. త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తాలలో ఈ నెల 27నుంచి 30వరకు నిర్వహిస్తున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చెస్ జాతీయ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టుకు మేనేజర్‌గా బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం ఫోన్ ద్వారా రాజమల్లయ్య 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.



రాజమల్లయ్య, పీడీ

ఇసుక ట్రాక్టర్ల సీజ్

కోరుట్ల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పెద్ద వాగు నుంచి ఇసుక అక్రమంగా డంపు చేస్తున్న మూడు ఇసుక బ్లేడ్ ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. స్థానిక వాగులోని బతుమ్మ గాటు సమీపంలో వాగు నుంచి ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. మూడు బ్లేడ్ ట్రాక్టర్లను రెవెన్యూ కార్యాయంకు తరలించి సీజ్ చేసినట్లు ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు. కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కరీంనగర్‌లో..

కరీంనగర్ క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ బస్టాప్ వద్ద అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకున్నామని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ గొల్లపల్లికి చెందిన కొత్తూరి కొంరయ్యపై కేసు నమోదు చేశామని, ట్రాక్టర్‌ను సీజ్ చేశామని పేర్కొన్నారు.

సాయినగర్ ఇసుక రీచ్‌ను తొలగించాలి



కలెక్టరేట్‌కు తరలివచ్చిన సాయినగర్ ప్రజలు

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణంలోని సాయినగర్ మానేరు వాగులో ఏర్పాటుచేసిన ఇసుక రీచ్‌ను తొలగించాలంటూ సాయినగర్, ఆదర్శనగర్‌ల కాలనీ వాసులు రోడ్డెక్కారు. పట్టణంలోని సాయినగర్‌లోని శుక్రవారం సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారిపై బైటాయించి రాస్తారోకో చేసి కలెక్టరేట్‌కు తరలివచ్చారు. సాయినగర్‌లోని మానేరు వాగులో ఇసుక రీచ్‌ను ఏర్పాటుచేయడంతో నిత్యం వందలాది ట్రాక్టర్‌లు ఇసుకను నింపుకునేందుకు తమ ఇళ్ల ముందు నుంచి పోతుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సాయినగర్, ఆదర్శనగర్‌లోని ఇళ్ల ముందు నుంచి ఇసుక కోసం రెవెన్యూ అధికారులు వెబిల్లు ఇచ్చిన ప్రతిసారీ ట్రాక్టర్‌లు ఇసుక కోసం వచ్చి ఇసుకను తీసుకపోతున్న సమయంలో ట్రాక్టర్ డ్రైవర్‌లు వేగంగా పోతుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. దీనిపై మున్సిపల్, రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్‌తోపాటు మైనింగ్ అధికారులు స్పందించి ఇసుక రీచ్‌ను మార్చాలంటూ వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సాయినగర్, అదర్శనగర్‌లకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ నేరం..



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రజిత

సిరిసిల్ల టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గర్భస్థ లింగ నిర్ధారణ నేరమమని డీఎంహెచ్‌వో డాక్టర్ రజిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా పీసీపీఎన్‌డీటీ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 27 స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ నమోదై ఉన్నాయన్నారు. ప్రతి నెల దాదాపు 8 స్కానింగ్ కేంద్రాలలో కమిటీ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లోని స్కానింగ్ కేంద్రాలు ఫారం-5 నింపి వైద్య ఆరోగ్య శాఖకు ప్రతినెల 5లోపు పంపంపించకుంటే పీసీపీఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ నేరమన్నాని నిబంధ నల ఉల్లంఘనకు పాల్పడే స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు, రేడియాలజిస్ట్‌లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడ్వైజరీ కమిటీ సభ్యులు డాక్టర్ అనిత, ఎన్జీవో అధ్యక్షుడు చింతోజు భాస్కర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ కోసం వృద్ధుల నిరీక్షణ



ఇల్లంతకుంట సహకార బ్యాంకు ఎదుట నిరీక్షిస్తున్న వృద్ధులు

ఇల్లంతకుంట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అందించే పెన్షన్ తీసుకోవడానికి వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. మండలకేంద్రంలోని సహకార బ్యాంకు ఎదుట శుక్రవారం సమయానికంటే ముందుగా చేరుకున్న వృద్ధులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ప్రతినెల చేయూత పథకం కింద పెన్షన్ అందిస్తుంది. ప్రతినెల అందే మొత్తం లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతుంది. అన్ని బ్యాంకులు, పోస్టాఫీస్‌లో ఖాతాలు ఉన్నవారు గ్రామాలలోని కస్టమర్ సర్వీస్ పాయింట్‌ల ద్వారా డబ్బులు తీసుకుంటారు. సహకార సంఘ బ్యాంకులో ఖాతా ఉన్నవారు మాత్రం ప్రతినెల బ్యాంకుకు వచ్చి విత్‌డ్రా చేసుకోవలసిన పరిస్థితి ఉంది. మండలంలోని అనంతగిరి, పెద్దలింగాపూర్, ఒబులాపూర్ తదితర గ్రామాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతనెల 10కిలోమీటర్ల దూరం రావలసి వస్తుందని, సరైన బస్సుసౌకర్యం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో డబ్బులు తీసుకునే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలని వృద్ధులు కోరుతున్నారు. దీనిపై బ్యాంకు మేనేజర్ ప్రవీణ్‌ను వివరణ కోరగా బ్యాంకుకు ఏఈపీఎస్ లేనందు వల్ల గ్రామాలలో ఇవ్వలేకపోతున్నామని, మరికొద్ది నెలలలో ఇస్తామని పేర్కొన్నారు.

టెట్ పరీక్ష మినహాయించాలని ప్రధానికి వినతి

సిరిసిల్ల టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్షను మినహాయించాలని కోరుతూ శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్(తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) జిల్లా కమిటీ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఇమెయిల్ ద్వారా వినతి పత్రం పంపించారు. ఈసందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ మాట్లాడారు. సీనియర్ ఉపాధ్యాయులు టెట్ అర్హత పరీక్ష పాస్ కావాలనడం అన్యాయం అని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఎన్సీటీఈ నోటిఫికేషన్ ప్రకారం 2010 ఆగస్టు 23కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15సంవత్సరాలుగా టెట్ రాయాలనే ఆలోచన చేయలేదన్నారు. డీఎస్సీ పరీక్ష రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష రాయాలని అనడం హాస్యాస్పదమన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి సీనియర్ ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుండి మినిహాయించాని శీతకాలం పార్లమెంట్ సమావేశాలలో చట్టం చేయాలని పార్లమెంట్ సభ్యులు పార్టీలకు అతీతంగా ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్, ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, ఉపాధ్యక్షుడు అంబటి రమేష్ కార్యదర్శులు ఎలగొండ రవి, స్వామి పాల్గొన్నారు.

విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక అవగాహన

గంభీరావుపేట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు షీటీం బృందం శుక్రవారం అవగాహన కల్పించారు. వేదింపులకు గురైన వెంటనే షీటీంకు ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, ర్యాగింగ్, ఇవ్‌టీజింగ్, పోక్సో, షీటీమ్స్, మహిళ చట్టాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఏఎస్‌ఐ ప్రమీల, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్ ఉన్నారు.

విమర్శించడం సరికాదు..

వేములవాడ టౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): ప్రజాక్షేత్రంలో గెలవని కాంగ్రెస్ నాయకులు తమను విమర్శిస్తే ఊరుకోమని బీఆర్ఎస్ నాయకులు పోతు అనిల్, అంజత్‌పాషా, రాకేశ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణం బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్‌లను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదన్నారు. 10సంవత్సరాలు పార్టీలో ఉండి లబ్ధిపొందిన నాయకులు విమర్శిస్తుంటే ఊసరవెల్లి కూడా చూసి సిగుపడుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ రఫీ, మేడిపల్లి రాజు, సుంకపాక దేవయ్యలు పాల్గొన్నారు.

కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

వేములవాడ టౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వేములవాడ తిప్పాపూర్ తెలంగాణ తల్లి చౌరస్తాలో ఆటోయూనియన్ నాయకులు సయ్యద్ ఉమర్ ఆధ్వర్యంలో శుక్రవారం కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జిల్లాలో ఉన్న దాదాపు 5వేల ఆటో డ్రైవర్‌లకు రూ. 5లక్షల ఉచిత ప్రమాద బీమాను సొంత ఖర్చులతో సౌకర్యం కల్పించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, అంజత్ పాషా, మహ్మద్ రఫీ, ఎండి వకీల్, మేడిపల్లిరాజు, బొజ్జ సుకుమార్, జావీద్, శంకరయ్య, దుర్గయ్య, రాజేష్, అలీ, అజ్జల్, లింగయ్య, దేవరాజు, నవీన్, శేఖర్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

ఇల్లంతకుంట, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) మండలంలోని ముస్కానిపేట, తాళ్ళపెల్లి గ్రామాలకు చెందిన నాయకులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గాలిపెల్లి ప్యాక్స్‌డైరెక్టర్ సింగిరెడ్డి వెంకటరమణారెడ్డి, ముస్కానిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెలుమల రమేష్‌రెడ్డి తదితరులు పార్టీలో చేరగా కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలపర్చిన అభ్యర్థుల విజయాలకు కృషిచేయాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రమణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎలుక రామస్వామి, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతిగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● వేములవాడ టౌన్ : వేములవాడ మండలంలోని శభాష్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అభిమన్యుయాదవ్, మాజీ ఉపసర్పంచులు తిరుపతి యాదవ్, లింగ మల్లేశ్, నాంపల్లి పండుగ, నాయకులు చంద్రగిరి మల్లేశ్, అర్జున్ యాదవ్, శివ యాదవ్, జలందర్, దేవయ్య, నాగరాజులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యేకాంప్య కార్యాలయంలో శుక్రవారం రాత్రి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేములవాడ మండల అధ్యక్షులు పిల్లి కనుకయ్య, మాజీ సర్పంచ్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా ఫూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి

- జిల్లా గంథ్రాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ

సిరిసిల్ల టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నేటి యువత మహాత్మా జ్యోతిబా ఫూలేను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ అన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా గ్రంథాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి, అనంతరం జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలోని ఫూలే దంపతుల విగ్రహాలకు చైర్మన్ సత్యనారాయణతో పాటు బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, మున్నూరుకాపు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు దండు శ్రీనివాస్, నాయకులు కంసాల మల్లేశం, దేవరాజ్ పాల్గొన్నారు.

● ఇల్లంతకుంట : మండలంలోని ముస్కానిపేట, పెద్దలింగాపూర్, ఇల్లంతకుంట తదితర గ్రామాలలో శుక్రవారం ఫూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు భూమల్ల అనీల్‌కుమార్, ముదిరాజ్ సంఘ మండల అధ్యక్షుడు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి గన్నారం నర్సయ్య, నాయకులు కర్ణాకర్‌రెడ్డి, బిక్షపతి, మధుసూదన్‌రెడ్డి, మ్యాకల మల్లేశం, నాగసముద్రాల సంతోష్, మామిడి హరీష్, రవీందర్‌రెడ్డి, అనీల్ పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి : ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.



ఫూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న చైర్మన్, బీసీ నాయకులు

● గంభీరావుపేట : మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా ఫూలే వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మన్, జిల్లా ఉపాధ్యక్షుడు శివంది దేవేందర్, మండల గౌరవ అధ్యక్షుడు వీరబోయిన రవేష్, మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్, కోశాధికారి తోక దేవదాస్, నాయకులు దేవేందర్, బాలయ్య, లచ్చయ్య తదితరులు ఉన్నారు.

బాధిత ఆటో డ్రైవర్ కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

ఎల్లారెడ్డిపేట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత ఆటో డ్రైవర్ నాగుల తిరుపతి కుటుంబానికి మంజూరైన రూ.లక్ష ప్రమాద బీమా చెక్కును స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం అందజేశారు. గత యేడాది ఎస్పీ ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించడంతో పాటు ప్రమాద బీమా వర్తించేలా రూ.200 ప్రీమియం చెల్లించేందుకు శ్రీకారం చుట్టారు. ప్రమాదంలో మృతిచెందిన తిరుపతి కుటుంబానికి రూ.లక్ష మంజూరవడంతో చెక్కును అందజేశామని సీఐ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాహుల్‌రెడ్డి, ఆటో యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సతీమణులకే జై..

(5వ పేజీ తరువాయి)

35 జనరల్‌గా కేటాయించారు. 442 ఎస్సీ వార్డులలో177 మహిళకు, 26 జనరల్‌గా ఉన్నాయి. 553 బీసీ వార్డుల్లో 222మహిళకు, 331 జనరల్ స్థానాలుగా ఉన్నాయి. 1044జనరల్ వార్డుల్లో471 మహిళలకు, 573జనరల్‌గా ఉన్నాయి.

జిల్లాలో 3.53 లక్షల మంది ఓటర్లు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామపంచాయతీలో మహిళల ఓటర్లు అధికంగా ఉన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల్లో కూడా జనరల్, రిజర్వ్ చేసిన స్థానాల్లో కూడా మహిళలే ఎక్కువగా పోటీ చేయడం వల్ల వారిదే అధిక్యత ఉండే అవకాశం కనిపిస్తుంది. జిల్లాలోని గ్రామపంచాయతీల్లో 3 లక్షల 53 వేల 351 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1701772 మంది, మహిళలు 182559 మంది ఉన్నారు. ఇందులో మహిళలు 11787 మంది అధికంగా ఉన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహిళలకు పోటీకి పార్టీలు కూడా అవకాశం కల్పిస్తున్నాయి. కానీ గతంలో పని చేసిన సర్పంచ్‌లు, గ్రామపెద్దలు పార్టీల్లో పని చేస్తున్న నాయకురాళ్లకు కాకుండా తమ వారసులకు, సతీమణులకే అవకాశాలు కల్పించడంతో పార్టీల్లో నిరాశలు కనిపిస్తున్నాయి.

వాహన తనిఖీ సమయంలో అప్రమత్తంగా ఉండాలి



ఫాజుల్‌నగర్ చెక్‌పోస్ట్ వద్ద రికార్డును పరిశీలిస్తున్న ఎస్పీ మహేష్ బి.గీతే

వేములవాడ రూరల్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉంటూనే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని ఎస్పీ మహేష్ గీతే అన్నారు. ఫాజుల్‌నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును శుక్రవారం పరిశీలించి పోలీసు సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సరిహద్దుల్లో చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేసామన్నారు. చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తూ అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకట్ట వేయాలని సిబ్బందిని ఆదేశించారు. చెక్‌పోస్టు వద్ద తనిఖీ నమోదు రికార్డును పరిశీలించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకుని వెళ్తున్నట్లు తెలిస్తే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరు పాల్పడినా ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలుంటాయన్నారు. వెంట రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకట్రాజం ఉన్నారు.

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ మహేస్ బిగీతే తెలిపారు. వేములవాడవా రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వట్టెంల, నూకలమర్రి గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేస్ బిగీతే మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి నిబంధన అమల్లో ఉందన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద బీఎన్ఎస్ 163 సెక్షన్ ఉంటుందన్నారు.నామినేషన్ దాఖలు చేసే సందర్భంలో ప్రతీ అభ్యర్థి ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా పాటించాలన్నారు. మొదటి విడతలో ఎన్నికలు నిర్వహణలో భాగంగా గ్రామపంచాయితీ, వార్డు మెంబర్లకు నిమనేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యిందన్నారు. నామినేషన్ల ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసామన్నారు.

ఆయన వెంట రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకట్రాజం పోలీసు సిబ్బంది ఉన్నారు.


అయ్యప్పస్వామి భక్తుడికి ఘనస్వాగతం

ఇల్లంతకుంట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన దాసరి రవి పాదయాత్ర ద్వారా శబరిమల చేరుకొని తిరిగి ఇల్లంతకుంటకు రాగా గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అయ్యప్పస్వామి మాలధారులు శనివారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వామి మాలధారులు గోపాలచారి, బిల్ల రఘు, ఈదుల రవీందర్‌రెడ్డి, కొండ్ల వెంకట్‌రెడ్డి, అంతటి రాంచంద్రం, గొడుగు తిరుపతి, బద్దం రమణారెడ్డి, కిషోర్, చక్రాదర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, జెట్టి వెంకటేశంలతో పాటు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు తనిఖీ చేసిన రూరల్ సీఐ

ముస్తాబాద్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల-సిద్దిపేట జిల్లాల సరిహద్దులలో గల వెంకట్రావుపల్లె వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును రూరల్ సీఐ మొగిలి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్టులో వాహనాల తనిఖీ నమోదు రిజిస్టర్లను పరిశీలించి చెక్ పోస్టు సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు, మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలో ఎస్ఐ గణేశ్ ఉన్నారు.

సర్పంచ్ ఎన్నికల బరిలో మాజీ మహిళా నక్సలైట్



నామినేషన్ వేస్తున్న మాజీ నక్సలైట్ జ్యోతక్క

కోనరావుపేట నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో మాజీ మహిళా నక్సలైట్ దిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం శివంగాలపల్లి గ్రామానికి చెందిన నేరళ్ల జ్యోతి అలియాస్ జ్యోతక్క దాదాపు రెండు దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీలో కొనసాగింది. దళ నాయకురాలి స్థాయిలో 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు పోలీసుల ఎదుట లొంగిపోయింది. అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరింది. ఈ క్రమంలో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో తన స్వగ్రామం శివంగాలపల్లి సర్పంచ్ స్థానానికి శుక్రవారం నామినేషన్ దాఖలు చేసింది.

సర్పంచ్ స్థానానికి జడ్పీ మాజీ చైర్మన్ నామినేషన్..

వేములవాడ రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు జడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వహించిన తీగల రవీందర్‌గౌడ్ హన్మాజిపేట సర్పంచ్ స్థానానికి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. 1995లో సర్పంచ్‌గా ఎన్నికై అనంతరం ఎంపీపీ, జడ్పీచైర్మన్‌లాంటి పదవుల్లో పనిచేసిన రవీందర్‌గౌడ్ సర్పంచ్‌గా నామినేషన్ వేయడం చర్చనీయాంశంగా మారింది.

బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ప్రమాణం..

ఎల్లారెడ్డిపేట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): తన భార్యను సర్పంచుగా గెలిపిస్తే ప్రజల కోసం పనిచేస్తానంటూ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగుండారంలోని భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ఆశావహుడు రాజునాయక్ తన భార్య లక్ష్మీతో కలిసి శుక్రవారం ప్రమాణం చేశారు. తాను గ్రామప్రజల సమస్యలపై పోరాడి జైలుజీవితం గడిపానని పేర్కొన్నారు. గ్రామ ప్రథమ పౌరురాలుగా తన భార్యను ఎన్నుకుంటే మీ కష్టాల్లో తోడుంటానని స్పష్టం చేశారు. కాలనీలో నూతన ఫంక్షన్ హాలు ప్రహరీ గోడ నిర్మాణం, ప్రమాదకరంగా ఉన్న బావి చుట్టూ గ్రిల్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దాంతో స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన యువకులు సర్పంచ్ బరిలో నిలిచే లక్ష్మీ-రాజునాయక్‌కు మద్దతు ప్రకటించారు. గెలుపు కోసం పనిచేస్తామని తెల్పి చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దేవయ్య, భూపతి, రాములు, సత్తయ్య, రమేశ్, తరుపతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు

రుద్రంగి నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్యాక్స్ డైరెక్టర్ బుర్ర శంకర్ గౌడ్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పార్టీలో చేరిన ఆయనకు వేముల ప్రశాంత్‌రెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. మండలంలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమన్న, రాజారామ్, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

మండల కేంద్రంలోని ఉమ్మడి మానాలకు చెందిన హనుమాన్ తండా యూత్ ప్రెసిడెంట్ తిరుపతి, వైస్‌ప్రెసిడెంట్ వినోద్,కార్యదర్శి రవి,దేగవత్ కళ్యాణ్‌తోపాటు 30 మంది శుక్రవారం మానాల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ నక్సల్స్ కదలికలపై నిఘా

వేములవాడ టౌన్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి):రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మాజీ నక్సల్స్ కదలికలపై పోలీసులు నిఘా తీవ్రతరం చేశారు. ఈనెల 27న అప్పటి పీపుల్స్‌వార్ దళ కమాండర్ సిద్ధన్న దారుణ హత్యపై పోలీస్‌శాఖ తీవ్రంగా పరిగణించింది. మాజీ నక్సల్స్ ఎవరెవరూ ఏం చేస్తున్నారో తెలుసుకోవాలని ఎస్పీ మహేష్ బి. గీతే అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారని తెలిసింది.

భూసార పరీక్షలు చేయించుకోవాలి



భూసార పరీక్షలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

ఇల్లంతకుంట, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : రైతులు భూసార పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి అఫ్జల్ బేగం సూచించారు. మండలంలోని వంతడుపుల గ్రామంలో శుక్రవారం భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు మట్టి నమూనాలు సేకరించిన అనంతరం వచ్చిన ఫలితం ఆధారంగా ఎరువులను ఎంత మోదాదులో వాడాలో తెలుస్తుందన్నారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. రైతులు వ్యవసాయశాఖ సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి, ఏఈవో గంగ, రైతులు భూపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, వామన్ రెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తిలో సర్పంచులకు 17నామినేషన్లు

చందుర్తి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలో సర్పంచులకు 17, వార్డు సభ్యులకు 37నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ డిస్ట్రిక్ ఎలక్షన్ అథారిటీ రాధ తెలిపారు. మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా శుక్రవారం 11 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు 17 నామినేషన్లు దాఖలు కాగా, 13 గ్రామ పంచాయితీల్లోని వార్డు సభ్యుల పదవులకు 37 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు.

● వేములవాడ రూరల్ : గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవరోజు శుక్రవారం సర్పంచ్ స్థానాలకు 33 నామినేషన్లు, వార్డుమెంబర్లకు 59 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు.

● వేములవాడ టౌన్ : వేములవాడ మండలంలోని 11గ్రామపంచాయతీలకు ఏర్పాటుచేసిన 5 నామినేషన్ కేంద్రాలలో శుక్రవారం సర్పంచ్ స్థానాలకు 33 నామినేషన్‌లు దాఖలయ్యాయి. మొదటి రోజు రెండు వేశారు. దీంతో 35 నామినేషన్‌లు వచ్చాయి. వార్డు స్థానాలకు 75నామినేషన్‌లు దాఖలయ్యాయి.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పల్లెల ప్రగతి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేశ్

ఎల్లారెడ్డిపేట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పల్లెలకు కేంద్రం ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ ప్రగతికి పాటు పడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్ర వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దొరల పాలనను అంత మొందించేందుకు బండి సంజయ్‌కుమార్ ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు. బీఆర్ఎస్ అవినీతి, అక్రమాలను గుర్తించిన ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధిచెప్పారని అన్నారు. అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను వంచిస్తోందన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క గ్రామపంచాయతీకి లక్ష రూపాయలు మంజూరు చేయలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పాలనను సాగిస్తోందని అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ నేతృత్వంలో ఏకగ్రీవ పంచాయతీలకు 10 లక్షల రూపాయలతో పాటు గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని ప్రకటించారని గుర్తు చేశారు. సర్పంచు, వార్డు స్థానాల్లో ప్రజలకు నాయకులుగా కాకుండా సేవకులుగా పని చేసే బీజేపీ పార్టీ మద్ధతుదారులను గెలిపించాలని మహేశ్ కోరారు. సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గణేశ్, నరేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు లక్ష్మారెడ్డి, నాయకులు కుమార్, తిరుపతి, బాపురెడ్డి, బాలకృష్ణ, బాలయ్య, వేణు, రాజిరెడ్డి, సంగీత, బాలగౌడ్, కృష్ణ, ప్రదీప్‌రెడ్డి, మహేశ్, రమేశ్, బాబు, పర్శరాములు, దేవదాస్, శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, సోమ్‌కుమార్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాల పరిశీలన



చెక్కపల్లి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి

వేములవాడ రూరల్, నవంబరు28(ఆంధ్రజ్యోతి):గ్రామపంచాయితీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ చెక్కపల్లి, వట్టెంల నామినేషన్ కేంద్రాలతో పాటు ఫాజుల్‌నగర్ సరిహద్దు చెక్‌పోస్టును శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట నోడల్ అధికారులు భారతి ఎంపీడీవో శ్రీనివాస్ ఉన్నారు.